క్లుప్తంగా

వెయింగ్ మిషన్ల బహూకరణ



మహబూబాబాద్ రూరల్: అంగన్‌వాడీ టీచర్లు చిన్నారుల ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని సికింద్రాబాద్ తండా సర్పంచ్ కోడూరు రంగనాయకమ్మ అన్నారు. మండలంలోని సికింద్రాబాద్ గ్రామ పరిధిలోని నాలుగు అంగన్ వాడీ కేంద్రాలకు నాలుగు వెయింగ్ మిషన్లను ఆదివారం సర్పంచ్ కోడూరు రంగనాయకమ్మ బహూకరించారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు కేఎస్ఎన్ రెడ్డి, దివ్యతేజ్ రెడ్డి, హర్షరెడ్డి, ఉప సర్పంచ్ నూనావత్ ఇస్తారి, ఎంపీటీసీ లలితసైదులు, తదితరులు పాల్గొన్నారు.

తాగునీరు సరఫరా



మహబూబాబాద్ అర్బన్: జిల్లా కేంద్రంలో పదిరోజుల నుంచి మంచినీరు రాకా ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఈక్రమంలో 32వ వార్డు కౌన్సిలర్ కర్పూరపు పద్మ తన వార్డులో స్వయంగా ఇంటింటికీ తిరుగుతూ ట్యాంకర్‌తో వార్డు ప్రజలకు మంచినీటిని సరఫరా చేశారు. తనను గెలిపించిన ప్రజల రుణం తీర్చుకుంటానని కౌన్సిలర్ పద్మ తెలిపారు.

క్రీడల్లో రాణించాలి



కేసముద్రం: ప్రతి ఒక్కరూ చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని అప్పుడే ఉన్నత స్థాయికి ఎదుగుతారని సీఐ కాశీరాంనాయక్, మాజీ మార్కెట్ చైర్మన్ మాధవపెద్ది శశివర్ధన్‌రెడ్డి అన్నారు. మండలంలోని పెనుగొండ గ్రామంలో జరుగుతున్న జిల్లా స్థాయి క్రికెట్ పోటీలను వారు సందర్శించి, క్రీడాకారులతో పరిచయ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఉపేందర్‌రెడ్డి, టోర్నమెంట్ ఆర్గనైజర్ ప్రవీణ్, క్రాంతి, ఉమేష్ పాల్గొన్నారు.

కష్టపడి చదవాలి



మహబూబాబాద్ అర్బన్: సంక్షేమ హాస్టల్‌లో ఉంటున్న విద్యార్థులు కష్టపడి చదవాలని ఎస్సీ హాస్టల్ వార్డెన్ జికె. శ్రీనివాస్ అన్నారు. జిల్లా కేంద్రంలోని ఎస్సీ సంక్షేమ వసతి గృహంలో ఆదివారం వార్షిక దినోత్సవం వేడుకలు సందర్భంగా వార్డెన్ శ్రీనివాస్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో హాస్టల్ సిబ్బంది, రాజేష్, వీరన్న, కళావతి, లక్ష్మయ్య, శ్రీనివాస్ విద్యార్థులు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధే మంత్రి లక్ష్యం

- పలు గ్రామాల్లో సీసీ రోడ్డు పనులు ప్రారంభం

తొర్రూరు రూరల్: గ్రామీణ ప్రాంతాలను ఆదర్శవంతంగా తీర్చిదిద్దడమే మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు లక్ష్యమని జెడ్పీ ఫ్లోర్‌లీడర్ మంగళపెల్లి శ్రీనివాస్ అన్నారు. ఆదివారం మండలంలోని వెలికట్ట గ్రామంలో రూ.కోటి నిధులతో చేపట్టిన సీసీరోడ్డు పనులకు శంకుస్థాపన చేసి ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ నాయకత్వంలోని ప్రభుత్వంలో ఎర్రబెల్లి దయాకర్‌రావు కీలకశాఖకు మంత్రిగా పని చేస్తూ రాష్ట్రంలోని అన్ని గ్రామాలతోపాటు పాలకుర్తి నియోజకవర్గంలోని ప్రతి గ్రామాన్ని, గిరిజన తండను అన్నివర్గాలల్లో అభివృద్ధి చేస్తున్నాడన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ పోసాని పుష్పలీలా, ఎంపీటీసీ బత్తుల మల్లమ్మ, ఉప దీకొండ యాకన్న, గ్రామ పార్టీ అధ్యక్షుడు దేవేందర్‌రావు, వార్డు సభ్యులు రజిత, రాధిక, పుష్పలీలా, శంకర్, రవి, ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

గార్ల: ప్రజాసంక్షేమమే సీఎం కేసీఆర్ ప్రభుత్వ ధ్యేయం అని గార్ల మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ అజ్మీర బన్సీలాల్ అన్నారు. ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ ఆదేశాల మేరకు గార్ల నుంచి సీతంపేట వరకు మంజూరైన బీటీ రహదారి నిర్మాణ పనులను ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఎమ్మెల్యే పంచాయతీరాజ్ నిధులు రూ.3.13 కోట్లు మంజూరు చేశారని పేర్కొన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గంగావత్ లక్ష్మణ్‌నాయక్, సర్పంచ్‌లు మోతీలాల్, ధరావత్ సక్రు, గణేష్, ఇస్లావత్ రావూజీ, శ్రీనివాస్, సురేష్ పాల్గొన్నారు.



తొర్రూరు రూరల్: రోడ్డు పనులు ప్రారంభిస్తున్న జెడ్పీ ఫ్లోర్‌లీడర్ శ్రీనివాస్



గార్ల: రోడ్డు పనులు ప్రారంభిస్తున్న సర్పంచ్ బన్సీలాల్



మరిపెడ రూరల్: బాల్యతండాలో..

మరిపెడ రూరల్: డోర్నకల్ ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్‌తోనే డోర్నకల్ నియోజకవర్గ అభివృద్ధి సాధ్యమని జిల్లా రైతు బంధు సమితి సభ్యులు జర్పుల కాలునాయక్ అన్నారు. మరిపెడ మండలం బాల్యతండా గ్రామ పంచాయతీ పరిధిలోని అంతర్గత సీసీ రోడ్డు నిర్మాణ పనులను ఆదివారం కాలునాయక్ ప్రారంభించారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ గుగులోతు హరి, గ్రామ అధ్యక్షుడు వీరన్న, వార్డు సభ్యుడు రాంకోటి, నాయకులు హాలు, శంకర్, సిరి, తదితరులు పాల్గొన్నారు.

డోర్నకల్: మండలంలోని గుర్రాలకుంటతండాలో రూ.10లక్షల నిధులలో నూతనంగా ఏర్పాటు చేస్తున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు ఆదివారం సర్పంచ్ బానోత్ జానకీవెంకట్రాం శంకుస్థాపన చేశారు.

ఉక్కు పరిశ్రమతో ఉపాధి అవకాశాలు



మాట్లాడుతున్న రవినాయక్

బయ్యారం: ఇనుపరాయి గనులున్న బయ్యారంలో ప్రభుత్వం ఆధ్వర్యంలో ఉక్కు పరిశ్రమను ఏర్పాటు చేయాలని సేవాలాల్ సేన జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ భూక్య రవినాయక్ డిమాండ్ చేశారు. ఆదివారం బయ్యారంలో నిర్వహించిన సంఘం సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉక్కు పరిశ్రమను నిర్మించటం వలన ఈ ప్రాంతంలోని గిరిజన నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కలుగుతాయన్నారు. బయ్యారం ఉక్కును ప్రైవేట్ సంస్థలకు ఇచ్చే ప్రయత్నాలను పాలకులు విరమించుకోవాలన్నారు. నాయకులు నరేష్‌నాయక్, లక్ష్మనాయక్, హచ్యనాయక్, మహేష్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వమే ఉక్కు పరిశ్రమ నెలకొల్పాలి

గార్ల: బయ్యారంలో అపార ఇనుప ఖనిజ వనరులు ఉన్నందున రాష్ట్ర ప్రభుత్వమే ఉక్కు పరిశ్రమ నెలకొల్పాలని ఎల్‌హెచ్‌పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాలోత్ సురేష్‌నాయక్ డిమాండ్ చేశారు. ఆదివారం గార్లలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర విభజన హామీ చట్టం ప్రకారం బయ్యారంలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటులో కేంద్ర ప్రభుత్వం చేతులెత్తేసిందని ఆయన విమర్శించారు.

బాస్కెట్‌బాల్ కోర్టుకు మరమ్మతులు చేపట్టాలి



మాట్లాడుతున్న రాజు

గార్ల: గార్లలోని జిల్లా పరిషత్ హైస్కూల్లో మట్టి కోర్టుగా తయారైన బాస్కెట్‌బాల్ కోర్టుకు సిమెంట్ కాంక్రీట్‌తో మరమ్మతులు చేపట్టాలని తెలంగాణ యాదవ మహాసభ జిల్లా అధ్యక్షుడు సూత్రపు రాజు డిమాండ్ చేశారు. ఆదివారం గార్లలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గతంలో ఈ కోర్టులో రాష్ట్ర స్థాయి, జిల్లా స్థాయి బాస్కెట్‌బాల్ పోటీలు నిర్వహించారని, హైస్కూల్‌కు అదనపు తరగతి భవనం మంజూరు కావడంతో సదరు కాంట్రాక్టర్ కోర్టు స్థలంలో భవనం మెటీరియల్ వాడుకోవడంతో ప్రస్తుతం కోర్టు దెబ్బతిందని పేర్కొన్నారు. పలుమార్లు దెబ్బతిన్న కోర్టుకు మరమ్మతులు చేపట్టాలని క్రీడాకారులు ప్రజాప్రతినిధులు, అధికారులకు విన్నవించినా ఫలితం లేదన్నారు. ఇప్పటికైనా సంబంధిత జిల్లా క్రీడల అధికారి స్పందించి కోర్టుకు మరమ్మతులు చేపట్టి యువకుల క్రీడలకు వినియోగంలోకి తేవాలని ఆయన డిమాండ్ చేశారు.

నిరుపేదలకు వరం సీఎంఆర్ఎఫ్

చిన్నగూడూరు: నిరుపేదలకు వరం సీఎం సహాయ నిధి అని డోర్నకల్ ఎమ్మెల్యే రెడ్యానాయక్ అన్నారు. ఆదివారం మండలంలోని ఉగ్గంపల్లిలో ఆయన నివాసంలో నియోజకవర్గంలోని వివిధ గ్రామాలకు మంజూరైన సీఎం సహాయనిధి చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. బడుగు బలహీన వర్గాలే లక్ష్యంగా సీఎం కేసీఆర్ పని చేస్తున్నారని కొనియాడారు. కార్యక్రమంలో నాయకుడు బజ్జూరి పిచ్చిరెడ్డి, కురవి మండల అధ్యక్షులు తోట లాలయ్య, యూత్ రాష్ట్ర నాయకుడు గుగులోత్ రవినాయక్, మాజీ వైస్ ఎంపీపీ పెద్ది వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

గార్ల: ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ ఆదేశాల మేరకు మండలంలోని పోచారం గ్రామంలో మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు సర్పంచ్ మోతీలాల్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఎల్.భాస్కర్, కోఆప్షన్ ఉమేష్, డైరెక్టర్ వెంకటేశ్వర్లు, వెంకటేశ్వర్లు, బాబు, శ్రీను పాల్గొన్నారు.



చిన్నగూడూరు: చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే రెడ్యానాయక్

17న భారీ బహిరంగ సభ

చిన్నగూడూరు: కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా మార్చి 17న జిల్లాలో నిర్వహించే జాత బహిరంగ సభను జయప్రదం చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి గునిగంటి మోహన్ పిలుపునిచ్చారు. ఆదివారం మండలంలోని గుండంరాజుపల్లి గ్రామంలో కందుకూరి సుధాకర్ అధ్యక్షతన గ్రామశాఖ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. 17న వరంగల్‌లో జాత ప్రారంభమై అదే రోజు సాయంత్రం 6 గంటలకు జిల్లా కేంద్రంలో భారీ బహిరంగ సభ నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మండల కార్యదర్శి మల్లయ్య, లింగయ్య, వీరన్న, వెంకన్న పాల్గొన్నారు.

సిట్టింగ్ జడ్జితో విచారణ చేపట్టాలి

నెహ్రూసెంటర్: వైద్య విద్యార్థి ప్రీతి మృతిపై సిట్టింగ్ జడ్జిచే విచారణ చేపట్టి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని సేవాలాల్ సేన జాతీయ కోర్ కమిటీ సభ్యులు ధరావత్ మోతీలాల్ నాయక్ డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం ఎదుట సేవాలాల్ సేన నాయకులు ఆదివారం నిరసన తెలిపారు. కార్యక్రమంలో సేవాలాల్ సేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకన్న నాయక్, జిల్లా అధ్యక్షులు గుగులోతు నందులాల్, దాము, రాందాస్, రామచంద్రు తదితరులు పాల్గొన్నారు.

డబుల్ బెడ్రూం ఇళ్లు ఇవ్వాలి

దంతాలపల్లి: మండలం వేములపల్లి గ్రామంలో ఇళ్లు లేని పేదవారికి ప్రభుత్వం డబుల్ బెడ్రూం ఇళ్లు ఇవ్వాలని బీఎస్పీ మానుకోట జిల్లా కార్యదర్శి ఐనాల పరశురాములు అన్నారు. గ్రామంలో ఆదివారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రంలో అర్హులైన వారందరికి ఇళ్లు ఇస్తామన్న హామీని నిలబెట్టుకోవాలన్నారు.

మహిళలకు ముగ్గుల పోటీలు



డోర్నకల్: ముగ్గుల పోటీలను ప్రారంభిస్తున్న చైర్మన్, కమిషనర్

డోర్నకల్: మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక జెడ్పీహెచ్ఎస్‌లో ఆదివారం డోర్నకల్ మున్సిపాలిటీ ఆధ్వర్యంలో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. మున్సిపల్ చైర్మన్ వాంకుడోత్ వీరన్న, కమిషనర్ శ్రీనివాసరావు ముగ్గుల పోటీలను ప్రారంభించారు. కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ తేజావత్ సంధ్యారాణి, హెల్త్ సూపర్‌వైజర్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

మెప్మా ఆధ్వర్యంలో..

మరిపెడ: మరిపెడ మున్సిపాలిటీ కార్యాలయం ఆవరణలో మెప్మా ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం స్థానిక స్వయం సహాయక డ్వాక్రా గ్రూపు మహిళలకు ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో టీఎల్ఎఫ్ అధ్యక్షురాలు గంట్ల నాగమణి, విప్లవ, కవిత, ఉమారాణి, మమత, విజయలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

అధికారంలోకి వస్తే రూ.500లకే సిలిండర్

గార్ల: రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే రూ.500లకే వంటగ్యాస్ సిలిండర్ ఇస్తామని ఇల్లందు నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు డాక్టర్ జి.రవి తెలిపారు. హాథ్ సే హాథ్ జోడో యాత్రలో ఆయన వరంగల్ రైతు డిక్లరేషన్ కరపత్రాలను ఇంటింటికి పంచుతూ ప్రచారం చేపట్టారు. కార్యక్రమంలో పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ తాళ్లపల్లి కృష్ణగౌడ్, స్త్రీశక్తి అవార్డు గ్రహీత శంషాద్ బేగం, మాజీ కౌన్సిలర్ కృష్ణ, తిరుమల్, ఆనంద్, అరవిందస్వామి, తదితరులు పాల్గొన్నారు.



ప్రచారం చేస్తున్న రవి

జనచైతన్య యాత్రను జయప్రదం చేయండి



మాట్లాడుతున్న సోమయ్య

నెహ్రూసెంటర్: ఈనెల 17న జిల్లాలో జరుగనున్న సీపీఎం జన చైతన్య యాత్రను జయప్రదం చేయాలని పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు సూర్నపు సోమయ్య పిలుపునిచ్చారు. పార్టీ ఏటిగడ్డ తండా శాఖ సమావేశం భూక్య దయాకర్ అధ్యక్షతన ఆదివారం నిర్వహించారు. ఈసందర్భంగా సోమయ్య మాట్లాడుతూ.. కేంద్రంలో అధికారంలోని బీజేపీ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. సీపీఎం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించాలన్నారు. కార్యక్రమంలో పార్టీ పట్టణ కార్యదర్శి బానోతు సీతారాంనాయక్, శాఖ కార్యదర్శి బానోతు ప్రకాష్, నాయకులు మున్నీ, హచ్యనాయక్, బానోతు శ్రీరామ్, సుధాకర్, సుమన్, చిన్న పాల్గొన్నారు.

తాగునీరు కలుషితం

డోర్నకల్: స్థానిక పంపు బావితండా రోడ్డులో పైపులు పగలి నీరు లీకవడంతో తాగునీరు కలుషితమవుతోంది. పెద్ద చెరువు నుంచి బోరుబావి ద్వారా సుభాష్‌వీధి, నెహ్రూస్ట్రీట్ తదితర ప్రాంతాలకు ఇక్కడి పైపుల ద్వారా తాగునీరు సరఫరా అవుతోంది. రోడ్డు ప్రక్కన పైపులు పగిలి పెద్ద నీటి గుంత ఏర్పడటం, ప్లాస్టిక్ వ్యర్థాలు గుంతలో చేరడంతో దుర్గంధం వెదజల్లుతోంది. గుంతకు ఇరువైపులా విద్యుత్ స్తంభాలు ఉండగా వాటి స్టేవైర్లు నీటి గుంతలో ఉండటంతో పరిస్థితి ప్రమాదకరంగా మారింది. మున్సిపాలిటీ సిబ్బంది స్పందించి పగిలిన పైపులకు మరమ్మతులు చేయాలని స్థానికులు కోరుతున్నారు.



పైపులు పగిలి ఏర్పడిన నీటి గుంత

కాలనీలో మౌలిక వసతులు కల్పించాలి

కురవి: మండల కేంద్రంలోని డబుల్ బెడ్రూం ఇళ్ల కాలనీలోని సమస్యలను వెంటనే పరిష్కరించాలని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఆదివారం కాలనీలో సమస్యలను పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పేదలకు ఇళ్లను పంపిణీ చేసి, ఏడాది గడిచినప్పటికీ, కరెంటు, నీళ్లు లేకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రభుత్వం వెంటనే సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశాడు. కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి కరణం రాజన్న, జిల్లా కార్యవర్గ సభ్యులు పోగుల శ్రీనివాస్‌గౌడ్, తదితరులు పాల్గొన్నారు.



కాలనీ పరిశీలిస్తున్న నాయకులు

ప్రశాంతంగా ప్రవేశ పరీక్ష

కురవి: మండల కేంద్రంలోని ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్‌లో ఆదివారం సీఓఈ ప్రవేశ పరీక్ష ప్రశాంతంగా జరిగింది. పరీక్షలను తహసీల్దార్ ఇమ్మానీయేల్, ఎస్సై రాము పరిశీలించారు. పరీక్షకు 496 మందికిగాను, 471 మంది హాజరయ్యారు. ఆర్‌సీఓ రాజ్యలక్ష్మి, ప్రిన్సిపాల్ సరిత, వైస్ ప్రిన్సిపాల్ శోభారాణి, పీడీ వీర్యానాయక్, లెక్చరర్స్ హరిలాల్, శ్రీధరాచారి పాల్గొన్నారు.

తెలంగాణ పోరాటయోధుడి మృతి



రంగారెడ్డి(ఫైల్)

డోర్నకల్: మండలంలోని పెరుమాళ్లసంకీస గ్రామానికి చెందిన తెలంగాణ సాయుధ పోరాటయోధుడు కొత్త రంగారెడ్డి(84) ఆదివారం తెల్లవారుజామున అనారోగ్యంతో మృతి చెందాడు. 14 ఏళ్ల వయసులో రజాకార్లతో జరిగిన పోరులో గ్రామస్తులతో కలిసి రంగారెడ్డి పోరాటంలో పాల్గొన్నాడు. రంగారెడ్డి ఇద్దరు కుమారులు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్, జిల్లా నాయకులు శెట్టి వెంకన్న, ఆంగోత్ వెంకన్న, సోమయ్య, వెంకటరెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి, తదితరులు నివాళులర్పించారు.

దిష్టిబొమ్మ దహనం

పెద్దవంగర: ఎమ్మెల్సీ కవితపై బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలు సరికావని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఈదురు ఐలయ్య అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని అంబేడ్కర్ చౌరస్తా వద్ద స్థానిక మహిళలతో కలిసి ఆందోళనలు చేపట్టారు. అనంతరం బండిసంజయ్ దిష్టిబొమ్మను దహనం చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు శ్రీనివాస్, శ్రీరాం సంజయ్, సుధాకర్, రజిత, గంగాధర్, రవి, అంజయ్య, తదితరులు పాల్గొన్నారు.

వందశాతం ఉత్తీర్ణతే లక్ష్యంగా..

- పదో తరగతిలో మెరుగైన జీపీఏ సాధనపై దృష్టి
- కొనసాగుతున్న ప్రత్యేక తరగతులు
- నిత్య సాధనే కీలకమంటున్న ఉపాధ్యాయులు



పెద్దవంగర జెడ్పీ ఉన్నత పాఠశాలలో ప్రత్యేక తరగతులను నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు

పెద్దవంగర: మరో ఇరవై రోజుల్లో పదో తరగతి పరీక్షలు ప్రారంభం కానున్నాయి. ప్రభుత్వ పాఠశాలల్లో పరీక్షల సందడి కనిపిస్తోంది. వందశాతం ఫలితాలు సాధించేందుకు ఉపాధ్యాయులు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నారు. ప్రతి రోజు ఉదయం 8.30 నుంచి 9.30 వరకు ఒక గంట. సాయంత్రం 4.45 నుంచి 5.45 వరకు మరో గంట అదనపు తరగతులు నిర్వహిస్తున్నారు. ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు పని చేస్తూ విద్యార్థులను సన్నద్ధం చేస్తున్నారు. ప్రణాళిక బద్ధంగా విద్యా బోధన సాగిస్తూ వారిలో ఆత్మవిశ్వాసం నింపుతున్నారు. వెనుకబడిన వారిని గుర్తించి సబ్జెక్టుల వారీగా పాఠ్యాంశాలపై అవగాహన కల్పిస్తున్నారు.

విద్యార్థులకు అల్పాహారం..

ఉపాధ్యాయులు ఉదయం సాయంత్రం ప్రత్యేక క్లాస్‌లు నిర్వహిస్తుండడంతో గత నెల 15నుంచి ప్రభుత్వ పాఠశాల్లో చదువుతున్న పదో తరగతి విద్యార్థులకు అల్పాహారాన్ని ప్రభుత్వం అందజేస్తుంది. ప్రతీ విద్యార్థికి ఒక్కొక్కరికి రోజుకు రూ.15చొప్పున ఖర్చుచేసి ఏప్రిల్ 1వరకు స్నాక్స్‌ను అందిస్తున్నారు. గతంలో ఆయా పాఠశాలల్లో విద్యార్థులకు స్నాక్స్ అందించేందుకు దాతల సాకారం తీసుకునేవారు. కాగా కొన్నిచోట్ల దాతలు సహకరించడక పోవడంతో ఈ ఏడాది ప్రభుత్వమే అల్పాహారం అందజేస్తుంది.

పెద్దవంగర మండలంలో..

మండల కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాల్లో 50, బొమ్మకల్లు 10, చిట్యాల 28, వడ్డెకొత్తపల్లి 06, అవుతాపురం 33, కేజీబీవీ 36, తొర్రూరులో కొనసాగుతున్న జ్యోతిరావ్‌పూలే బాలుర గురుకుల పాఠశాల్లో 77 మొత్తం దాదాపు 240 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు. రాష్ట్ర విద్యా పరిశోధన శిక్షణ సంస్థ ద్వారా 100 శాతం ఉత్తీర్ణత సాధించేందుకు విద్యార్థులకు స్టడీ మెటీరియల్, అభ్యాసన దీపికలను ప్రభుత్వం అందజేసింది. మొదటి ప్రీఫైనల్ పరీక్షలు పూర్తి కాగా 22నుంచి 28 వరకు రెండో దశ జరుగనున్నాయి. విద్యార్థులు ఉత్తీర్ణులు అయ్యేలా ప్రత్యేక బోధన పాధ్యాయులు సాగిస్తున్నారు. ఎక్కువ శాతం పది జీపీఏ సాధించేలా శిక్షణ ఇస్తున్నారు. దీంతో విద్యార్థులు చదువుపై ఆసక్తి చూపుతున్నారు.

ఉత్తమ ఫలితాల సాధనకు కృషి



మండలంలోని ప్రతి ప్రభుత్వ పాఠశాల్లో నిర్వహించే ప్రత్యేక తరగతులను పర్యవేక్షిస్తున్నాం. విద్యార్థులకు ఉపాధ్యాయులకు తగు సూచనలు సలహాలు చేస్తున్నాం. ఈఏడాది వందశాతం ఫలితాలు సాధించడమే లక్ష్యంగా హెచ్ఎంలు, ఉపాధ్యాయులు కృషి చేస్తున్నాం. పరీక్షలకు విద్యార్థులను సబ్జెక్టుల వారీగా సిద్ధం చేసేలా ప్రణాళికలు రూపొందించాం.

- అల్లందాసు భిక్షపతి, మండల నోడల్ ఆఫీసర్, పెద్దవంగర

ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు..



10 జీపీఏ లక్ష్యంగా ప్రిపేర్ అవుతున్నా. పరీక్షలు దగ్గర పడుతుండడంతో హెచ్ఎంతో పాటు ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు. ప్రతి రోజు ఉదయం, సాయంత్రం వేళల్లో చదివిస్తున్నారు. ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నారు. సెలవు రోజుల్లో సైతం సందేహాలను నివృత్తి చేస్తున్నారు.

- ఈదురు శృతి, విద్యార్థిని, చిట్యాల

ఫ్యాక్టరీ ఏర్పాటు పనులు నిలిపివేయాలి




రహదారిపై ధర్నా చేస్తున్న గ్రామస్తులు

డోర్నకల్: గ్రామంలో మిరపనూనె తయారీ ఫ్యాక్టరీ ఏర్పాటును వ్యతిరేకిస్తూ తొడేళ్లగూడెం గ్రామస్తులు ఆదివారం రోడ్డుపై బైటాయించి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఫ్యాక్టరీ ఏర్పాటు తరువాత పొగ ఇతర సమస్యలతో గ్రామస్తులు అనారోగ్యం బారిన పడే ప్రమాదం ఉన్నందున ఫ్యాక్టరీ ఏర్పాటు పనులు నిలిపివేయాలన్నారు.

రోడ్డు పక్కకు దూసుకెళ్లిన కారు

ఖానాపురం : ప్రమాదవశాత్తు రోడ్డుపక్క పొలంలో కారు దూసుకెళ్లిన సంఘటన మండలంలోని బుధరావుపేట శివారులో ఆదివారం చోటుచేసుకుంది. మహేష్ అనే వ్యక్తి కారులో పాల్వంచ నుంచి జగిత్యాలకు వెళ్తున్నాడు. ఈ క్రమంలో బుధరావుపేట శివారులో అదుపుతప్పి రోడ్డు పక్కకు పంట పొలంలోకి దూసుకెళ్లింది. దీంతో కారులో ఉన్న మహేష్‌కు స్వల్ప గాయాలయ్యాయి.

ఆలయ రహదారికి మరమ్మతులు



గార్ల: మండలంలోని కొండలయ్మ ఆలయానికి వెళ్లే రహదారికి పంచాయతీ నిధులు రూ.80వేలతో చేపట్టే మరమ్మతు పనులను సేరిపురం సర్పంచ్ ధరావత్ సక్రు ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతీఏటా ఉగాది పండుగ సందర్భంగా కొండలమ్మ దేవాలయంలో 3రోజులపాటు జాతర నిర్వహించడం ఆనవాయితీగా వస్తుందన్నారు. భక్తుల సౌకర్యార్థం రహదారికి మరమ్మతులు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ అజ్మీర రమేష్, వార్డు సభ్యులు అజ్మీర లక్ష్మి, రవీందర్, బాలు, రమేష్, నాగరాజు, వెంకట్‌రెడ్డి, మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.